రెండవ సందేశము

## *మన సంస్కృతిని కాకుండా సర్వము — ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తును జీవించుట*

లేఖన పాఠ్యాంశము: ఎఫె. 3:11, 16–17; ఫిలి. 1:20–21; కొలొ. 1:15, 18, 27; 3:4, 10–11

**I. క్రీస్తు దేహముగాను, ఒక్క నూతన పురుషునిగాను ఉన్న సంఘము కొరకు మనము క్రీస్తును జీవించడాన్ని దేవుడు కోరుకొనుచున్నాడనేది బైబిలు యొక్క కేంద్రీయ తలంపైయున్నది — ఫిలి. 1:21; ఎఫె. 2:15–16:**

A. క్రీస్తును జీవించునట్లు మనము క్రీస్తుతో తడిసి పోవాలి, చొప్పించ బడాలి, నింపి పోవాలి, ధరింప బడాలి అనేది దేవుని ఉద్దేశము — 3:17; గల. 2:20; 3:27; 4:19.

B. క్రైస్తవ జీవితము అనేది విశ్వాసులు క్రీస్తును జీవించే మరియు క్రీస్తును ఘనపరిచే జీవితమైయున్నది — ఫిలి. 1:20–21.

C. క్రీస్తును జీవించుట అనగా ఒక వ్యక్తిని జీవించుట, సాక్షాత్తు క్రీస్తునే జీవించుట — కొల. 1:27; రోమా.8:1

1. మనము క్రీస్తును జీవించగోరినట్లయితే, ఆయనను మన వ్యక్తిగా తీసుకోవాలి అంతేగాక ఆయనతో ఒక్క వ్యక్తిగా కావాలి; ఆయన మనము ఆచరణాత్మకమైన విధానములో ఒక్కటై పోవాలి — 1 కొరి. 6:17

2. మన అనుదిన జీవితములో క్రీస్తు ఎలా స్థానభర్తీ చేయబడుచున్నాడను విషయమై మనము వెలిగింపబడినట్లయితే, ఆయనను జీవించుటకు బదులు అనేకమైన వాటిని జీవించియున్నామని, క్రీస్తు కంటే సంస్కృతి చేతనే మనము ఎక్కువగా జీవించుచున్నామని ప్రభువు ఎదుట ఒప్పుకుంటాము — 1యోహా 1:7.

D. మనము క్రీస్తుతో సంఘటితపరచ బడకపోవడమే క్రీస్తును జీవించకపోవడానికి కారణం; మనము దేనితో సంఘటితపరచబడతామో దానినే జీవిస్తాము — కొల. 3:4, 10–11; ఎఫె. 3:17.

**II. సంస్కృతికి విరుద్ధంగానున్న సర్వము — ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తు అను విషయానికి సంబంధించి, బైబిలులో ఉన్న సంపూర్ణ ప్రత్యక్షత ప్రకారము, ఆయన ఎన్నుకొనిన, విమోచించిన మరియు పునర్జన్మింపజేసిన ప్రజలలోనికి క్రీస్తునందు తననుతాను కార్యకారము చేసుకొనుట దేవుని ఉద్దేశమైయున్నదని మనము చూడవలసియున్నది — గల. 1:15–16; 2:20; 4:19:**

A. ఆయన ఎన్నుకొనిన ప్రజలలోనికి క్రీస్తునందు తననుతాను కార్యకారము చేసుకొనుట, వారితో తననుతాను ఒక్కటి చేసుకొనుటయే విశ్వములోను యుగములన్నిటిలోను తరములన్నిటిలోను దేవుని కేంద్రీయ పని, అద్వితీయ పని — ఎఫె. 3:17; 1కొరి. 6:17.

B. క్రీస్తునందు తననుతాను మనలోనికి సమగ్రముగా కార్యకారము చేసుకొనుట, తననుతాను మన ఆంతర్య మూలకములుగా చేసుకొనుట దేవుని ఉద్దేశమైయున్నది — ఎఫె. 3:11, 16–19.

C. దేవుని నిత్యప్రణాళిక యొక్క నెరవేర్పు కొరకు, దేవుడు క్రీస్తునందు తననుతాను మన వ్యక్తిత్వములోనికి నిర్మించుకోవాలి, దేవ శిరసత్వములో కాక జీవము మరియు స్వభావములో మనలను దేవుని చేయడానికిగాను క్రీస్తునందు తననుతాను మనలోనికి మన జీవముగా, మన స్వభావముగా మరియు మన సంఘటితముగా నిర్మించుకోవాలి — 2 సమూ. 7:12–14; రోమా. 1:3–4; ఎఫె. 3:17; యోహా 14:23; కొల. 3:10–11

1. మన వ్యక్తిత్వము మొత్తము క్రీస్తుతో పునఃసంఘటితము చేయబడునట్లు మన అంతర్గత సంఘటితములోనికి దేవుడు క్రీస్తునందు తననుతాను నిర్మించుకోవడం మనకు అవసరం — ఎఫె. 3:17

2. మన ఆత్మలోనికి రావడం ద్వారాను మన ప్రాణమంతటిని ఆక్రమించుకొనుటకు మన ఆత్మలో నుండి మన మనస్సు, ఆవేశము మరియు చిత్తములోనికి తననుతాను వ్యాపింపజేసుకొనుట ద్వారాను క్రీస్తు సంఘమును నిర్మిస్తాడు — మత్త. 16:18; ఎఫె.3:17

**III. సంస్కృతికి విరుద్ధంగా క్రీస్తు ఉన్నాడని చెప్పుచున్నపుడు, మనము మన సంస్కృతిని విడిచిపెట్టేయ్యాలని, ఇక సంస్కృతి అనేదే లేకుండా జీవించాలని మేము చెప్పడంలేదు — కొల. 3:10–11:**

A. ఎవరికైతే క్రీస్తు లేడో వారు తప్పనిసరిగా సంస్కృతి ప్రకారము జీవించవలసి యుంటుంది, ఎందుకంటే సంస్కృతి ప్రజలను భద్రపరుస్తుంది, నియంత్రిస్తుంది మరియు మెరుగు పరుస్తుంది.

B. సర్వము — ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తును స్వీకరించకముందు ప్రతి ఒక్కరికి సంస్కృతి అవసరము

C. క్రీస్తును స్వీకరించిన తరువాత, క్రీస్తును పరిమితం చేయునట్లు లేక క్రీస్తును అనుభవించకుండా ఆస్వాదించకుండా అడ్డగించునట్లు సంస్కృతిని మనము అనుమతించకూడదు; దానికిబదులు, సంస్కృతి ప్రకారము కాక క్రీస్తు ప్రకారము జీవించడం నేర్చుకోవడాన్ని మనము తప్పనిసరిగా ప్రారంభించాలి — 2:6–7.

D. పిల్లలు ఎదుగుచూ ఉండగా, వారికి సంస్కృతి మరియు చట్టము కావాలి — గల. 3:23–28:

1. పిల్లలు క్రీస్తును స్వీకరించేముందు, వారు సంస్కృతి ప్రకారము మరియు చట్టము క్రింద తర్ఫీదు చేయబడాలి — 23–24.

2. వారు క్రీస్తును స్వీకరించిన తరువాత, క్రమముగా వారు సంస్కృతి నుండి క్రీస్తు వైపుకు తిరుగునట్లు మనము వారికి సహాయపడగలము — యోహాను 1:12–13; 6:57.

**IV. మనము క్రీస్తును స్వీకరించియున్నందున, సంస్కృతి ఆయనకు ప్రత్యామ్నాయముగా మారునట్లు దానిని మనము అనుమతించకూడదు — కొల. 2:6; 3:10–11:**

A. ప్రతి విధమైన సంస్కృతి క్రీస్తుకు విరుద్ధమైనది, అలాగే ప్రతివిధమైన సంస్కృతికి క్రీస్తు విరుద్ధమైనవాడు — 11వ:

1. ఏ సంస్కృతియైనా, అది ఎటువంటి సంస్కృతి అనేదానితో సంబంధము లేకుండా, క్రీస్తుకు విరుద్ధమైనది.
2. క్రీస్తు లేకుండా, మనము కలిగియున్నదంతా అనగా ప్రతి మానవీయ ఉత్పాధన మరియు అభివృద్ధి సంస్కృతి యొక్క భాగమైయున్నవి.

B. క్రీస్తు ఆస్వాదనకు సంబంధించిన విస్తరణను పరిమితం చేయు కారకము సంస్కృతియైయున్నది; అప్రయత్నముగానే, మనలో ఉన్న సంస్కృతి క్రీస్తు నిజ అనుభవము నుండి దూరము చేస్తుంది — ఫిలి. 3:3–9.

C. క్రీస్తును అనుభవించకుండా, క్రీస్తును ఆస్వాదించకుండా, క్రీస్తును జీవించకుండా సంస్కృతి మనలను అడ్డగించు చున్నందున సంస్కృతిని స్థానభర్తీ చేయుటకు క్రీస్తును తమ జీవముగాను వ్యక్తిగాను తీసుకొనుటను ప్రభువు పునరుద్ధరణలోని పరిశుద్ధులందరూ ఆచరణాత్మకముగా నేర్చుకొనేల చేయుటకు ప్రభువు చేత మేము మిక్కిలి భారమును పొందియుంటిమి — ఎఫె. 3:17; కొల. 3:4

D. ప్రభువును ఆస్వాదించు మన సామర్థ్యమును విస్తరింప జేసుకొనుటకుగాను మన సంస్కృతిని పక్కనపెట్టు స్వాతంత్ర్యమును క్రీస్తునందు మనము కలిగియున్నాము; మనలోని ఖాళీలన్నియు క్రీస్తుకు స్వాధీనము చేయబడాలి.

E. మన అంతరంగపు సామర్థ్యమంతయు క్రీస్తుకు అందుబాటులో ఉంచబడినట్లయితే, అప్రయత్నముగానే మనలోపల ఉన్న సంస్కృతి మనలో నివసించు క్రీస్తు చేత రిప్లేస్ (స్థానభర్తీ) చేయబడుతుంది – 1:27; 3:11.

**V. క్రీస్తు యొక్క సర్వము – ఇమిడియున్న తత్వము మరియు విస్తృత తత్వముకు సంబంధించిన దర్శనమును మనము చూచుటనేది కీలకమైనది; క్రీస్తును గూర్చిన అటువంటి దర్శనము లేకుండా మన సంస్కృతిని విడిచిపెట్టు కృషిని మనము చేయకూడదు – అపొకా 26:19; ఎఫె. 1:17–23:**

A. మనలో నివసించు క్రీస్తు అల్పమైన, పరిమితమైన క్రీస్తు కాదు; ఆయన అదృశ్య దేవుని స్వరూపియైయున్నాడు, దేవుని సంపూర్ణత యొక్క మూర్తిమంతమై యున్నాడు, మరియు దేవుని ప్రణాళిక యొక్క కేంద్రబిందువై యున్నాడు – కొల. 1:15, 18; 2:2, 9–10:
1. అటువంటి క్రీస్తు ఇపుడు మనలోపల నివసించుచున్నాడు మన వ్యక్తిత్వమంతట తననుతాను వ్యాపింపజేసుకొను అవకాశము కొరకు ఆయన ఎదురుచూచు చున్నాడు – 1:27.
2. మన అనుదిన జీవనములో ఈ క్రీస్తు మనకు సమస్తమై యుండాలి, మన జీవనములో సంస్కృతికి ఏ చోటు ఇవ్వకుండా మనము ఆయనను జీవించాలి – ఫిలి. 1:21; కొల. 3:11.

B. సర్వము – ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తును గూర్చిన దర్శనమును మనము చూడగానే, సంస్కృతిపరమైన మన నేపథ్యాన్ని పక్కన పెట్టడం ప్రారంభించాలి అది క్రీస్తు స్థానాన్ని ఆక్రమించడాన్ని లేక ఆయనను నియంత్రించడాన్ని మనము అనుమతించ కూడదు – అపొకా. 9:4–5; 26:19; ఫిలి. 3:7–10:
1. మన జీవనములో సంస్కృతికి మనము ఎటువంటి స్థానము ఇవ్వకూడదు.
2. దానికి బదులు, మనలో నివసించువాడగు సర్వము ఇమిడియున్న విస్తృతమైన క్రీస్తుకు మనలో ఉన్న ఖాళీలన్నియు స్వాధీనము చేయబడాలి – కొల. 1:27

C. అంతర్వసించు, సర్వము – ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తు యొక్క అటువంటి దర్శనము మనము చూచినట్లయితే, అప్రయత్నముగానే మన సంస్కృతిని విడిచి పెట్టేస్తాము – 3:10 –11:
1. మునుపు, క్రీస్తు సంస్కృతి చేత స్థానభర్తీ చేయబడియున్నాడు కాని ఈ దర్శనమును మనము చూడగానే మనలో ఉన్న సంస్కృతి క్రీస్తు చేత స్థానభర్తీ చేయబడుతుంది – 11వ.
2. సంస్కృతిని విడనాడటానికి బదులు, క్రీస్తునే మనము జీవించాలి, అపుడు మన సంస్కృతిని క్రీస్తు తనతోనే స్థానభర్తీ చేస్తాడు – ఫిలి. 1:21

D. మనము క్రీస్తును జీవించినపుడు, అప్రయత్నముగానే మనము సంస్కృతి నుండి విడిపించబడతాము, మనము ఎవరి మూలముగా జీవిస్తామో ఆ క్రీస్తు మన సంస్కృతిని స్థానభర్తీ చేయును; ఇదియే కొలస్సీ పత్రికలోని ప్రత్యక్షత – 1:15, 18, 27; 2:2, 9–10; 3:4, 10–11.

© 2020 Living Stream Ministry